# అనుభవం

కప్పగంతుల మల్లికార్జునరావు

జైల్లోకి వచ్చిన కొత్తల్లో వెంకన్నకు అక్కడి వాతావరణం చాలా భయంకరంగా కన్పించింది. జైలు అధికారులు రాక్షసుల్లా, తోటి ఖైదీలు దయ్యాల్లా కన్పించేవారు.


"పట్టుమని పాతికేళ్ళున్నా లేవు ఏం నేరం చేసి వచ్చావ్?" అంటూ సానుభూతి చూపుతూనే యిటు ప్రశ్నలు వేసేవారు.

కానీ వెంకన్న ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు. అతని మనసు 'లావా'లా వుండేది. తను యిక్కడికి రావాలని ఎన్నడూ అనుకోలేదు. తన స్థానం యిక్కడ కాదు. అయినా తనిక్కడికొచ్చి పడ్డాడు.

ఇందులో తన బాధ్యతెంతవరకు? తనకేదో అన్యాయం జరిగింది. ఎక్కడో, ఎవరి చేతనో తను మోసపోయాడు. ఎలాగోలాగు తప్పించుకు పారిపోదామని ఆలోచించేవాడు. చూచిన సినిమాల్ని చదివిన క్రయిమ్ నవలల్ని గుర్తు చేసుకుని రకరకాల ప్రణాళికల్ని వేసేడు.

"ఒరేయ్ అబ్బిగా నీది ఎదిగీ ఎదగని వయసు. తెలిసీ తెలియని మనసు. పిచ్చి పిచ్చి ఆలోచనలు వెయ్యమాకు. జైలుకొచ్చిన కొత్తల్లో నేనూ తప్పించుకు పారిపోదామని ప్రయత్నించాను. దొరికిపోయి జైలు శిక్షను పెంచుకొన్నాను. ఆ పని మాత్రం చేయకు."

తన మనసులో ఆలోచన రంగయ్య తాతకెలా తెలిసింది?



## విశ్వనాథ విసుర్లు

ఆనాటి కళాశాలలు నిజంగా కళాత్మకంగా వుండేవి. సమర్థులైన ప్రిన్సిపాల్స్, నిష్ణాతులైన లెక్చరర్లు—విజ్ఞాన తృష్ణగల విద్యార్థులు. లోకంలో జరిగే ఎన్నో విశేషాలు—లోకజ్ఞతతో కూడిన ఎన్నో కబుర్లు—మధ్య మధ్య మాట విరుపులు. అంతలోనే పంతాలు—పందేలు—పట్టుదలలు. అతణ్ణి మించి ఇతడు—ఇతగాణ్ణి మించి అతగాడు.

ఓ లెక్చరర్ వచ్చి క్లాసులో ఓ జోకు విసిరితే, మరో లెక్చరర్ వచ్చి ఆ జోకుకి మరో జోకు జోడించడమో, తిప్పి కొట్టడమో చేసేవారు.

ఈ పోటీ ముఖ్యంగా విజయవాడ ఎస్.ఆర్.ఆర్.సి.వి.ఆర్. కాలేజీలో పనిచేసే ఇద్దరు మహామహుల మధ్య మరీ వుండేది.

ఒకరు ఆంగ్లోపన్యాసకులైన జొన్నలగడ్డ సత్యనారాయణగారూ, మరొకరు ఆంధ్రోపన్యాసకులైన కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారూ.

ఇద్దరూ మంచి మిత్రులే—పరస్పరం గౌరవం వున్నవారే.

ఓ రోజున జొన్నలగడ్డవారు మాటల సందర్భంలో "మీరు తెలుగేం నేర్పుకుంటున్నారురా— సవ్ రాట్! అవునా?" అన్నారు కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారిని మనస్సులో పెట్టుకుని—ఆ మాట ఏ విద్యార్థో వెళ్ళి విశ్వనాథ చెవిలో ఊదాడు—ఆ తర్వాత క్లాసుకి ఆయన వచ్చి, "శ్రీనాథుడు ఏమన్నాడంటే, 'జొన్నకలి—జొన్న అంబలి—జొన్నన్నము—జొన్నపిసరు—జొన్నలె తప్పన్ సన్నన్నము సున్నసుమీ...' " అంటూ రాగయుక్తంగా పాడి జొన్నలగడ్డవారిని స్ఫురింపజేసి క్లాసంతా నవ్వులతో ముంచెత్తారు.

—పోలాప్రగడ

"నా జీవితంలో సగభాగం జైల్లోనే గడిచిపోయింది అబ్బిగా. ఆ విషయం మర్చిపోకు."

రంగయ్య తాత నాలుగు హత్యలు చేసిన క్రిమినల్. నేరం చేసి జైలుకు రావటం, జైల్లో కక్షను పెంచుకొని విడుదలయి బయటికి వెళ్ళగానే మళ్ళీ పెద్ద నేరం చేయటం. మళ్ళీ జైలుకు రావటం... ఇలా వొకసారి రెండు సార్లు కాదు, నాలుగు సార్లు జరిగింది.

క్రమంగా జైలు అతనిలో పెద్ద పరివర్తనను తెచ్చింది. ఇప్పుడతను ఖైదీలకు పెద్ద తలకాయ. అధికారులకు తలలో నాలుక.

అయినా రంగయ్య తాత మాటలు వెంకన్నకు రుచించలేదు.

ఆ సమయంలో భీమారావు జైల్లోకి వచ్చాడు.

భీమారావు పేరుమోసిన కిరాయిరౌడీ. ప్రముఖ రాజకీయ నేతలందరితో అతనికి లింకులున్నాయి. జైలుకు ఎంత హఠాత్తుగా వస్తుంటాడో, అంత హఠాత్తుగా విడుదలయి వెళ్ళిపోతుంటాడు.

అతనికి జైల్లో తెలీని వాళ్ళు లేరు. జైల్లో వాళ్ళకి అతను తెలియకుండా వుండే అవకాశం రానివ్వడు.

అతను జైల్లోకి రాగానే సందడి ప్రారంభమవుతుంది. టూర్‌కు వచ్చిన మంత్రిలా ప్రతి వారిని పలుకరించికాని తన సెల్‌కు వెళ్ళడు.

"నువ్వెవడివిరా నాయనా. గడ్డాలు మీసాలు కూడా యింకా పూర్తిగా నల్లబడలేదు. అప్పుడే హీరో వయ్యావ్! ఏం హీరోయిజం ప్రదర్శించావో చెప్పు నాయనా. ఆనందంగా వింటాను."

ఎందుకో భీమారావు అతనికి నచ్చాడు. అంచేత అనుకోకుండానే నోరు విప్పి సమాధానాలు యిచ్చాడు.

"హత్య"

"వెరీగుడ్. ఏకంగా ఏనుగు కుంభస్థలాన్నే కొట్టేవ్. అంచేత యీ క్షణంలో నిన్ను నా శిష్యుడిని చేసుకొంటున్నాను. నిన్ను ఆరు నెలలు తిరిగేసరికి గురువును మించిన శిష్యుడిగా తయారు చేయకపోతే నా పేరు భీమారావు కానే కాదు.

> "ప్రతి వస్తువులోనూ నిద్రావస్థలోనున్న ఒకపాట బహిర్గతం అయేందుకు స్వప్నిస్తూ వుంటుంది. ఎప్పుడైతే మంత్రంలాంటి పదం లభ్యమౌతుందో అప్పుడు జగమంతా గానం చేయడం మొదలిడుతుంది.
>
> —జర్మన్ కవి ఐకెన్ డార్ఫ్

ఏమంటావ్?"

వెంకన్న ఏమీ అనలేదు. కానీ మొదటిసారిగా అతని గుండె కమ్మటి 'కిక్'ని అనుభవించింది. ఎలా మేనేజ్ చేసేడో భీమారావు వెంకన్న సెల్‌లోకి వచ్చి పడ్డాడు.

"ఒరేయ్ వెంకూ. ఇది ఫారిన్ సరుకు. మనిద్దరి కోసం ప్రత్యేకించి తెప్పించాను. నువ్వు నా శిష్యుడివైనందుకు యీ పార్టీ నా ప్రెజెంట్..." ఆ రాత్రి అన్నాడు.

"నాకు అలవాటు లేదు"

"ఏమిటి! మందు అలవాటు లేదా? అంటే—మందు కొట్టకుండానే హత్య చేసి పారేసేవా? వోర్నాయనో!

పోనీ దొంగతనమన్నా అంతకు ముందు చేసేవా?"

"చేసేను"

"రేప్ చేయటంలో అనుభవం వుందా?"

"ఊఁ..."

"అంటే—నీకు ఆడది కావాలి. డబ్బు కావాలి. మర్డర్ చేసే ధైర్యం వుంది. మరి మధ్యలో మందేం పాపం చేసిందిరా పిచ్చినాయనా. మందు మహా తల్లిరా నాయనా. గురువుగా యిది నీకు నా మొదటి పాఠం. ఆ తల్లిని సేవించకపోతే మనం ఎంత గొప్పవారిమైనా ఎక్కి రాలేము. అంచేత ఫారిన్ సరుకుతో అమ్మ తల్లిని ఆరాధించు."

జైలుకొచ్చాక మొదటిసారిగా వెంకన్నకు గతం గుర్తుకొచ్చింది. వెక్కి వెక్కి ఏడ్చాడా రాత్రంతా.

అప్పటి నుంచి అతనికి గతాన్ని మాటి మాటికీ గుర్తు చేసుకోటం అలవాటయింది.

* * *

"ఏమయ్యోయ్. పొద్దస్తమానం ఆ కిటికీలు, దరువాజాలు, తలుపులు సేయడమేనా? మన ఎంకుబాబుని గురించి ఆలోసించేదేమన్నా వుందా? నా తండ్రి నిన్న గాక మొన్న పుట్టినట్టుంది. కానీ ఆడికప్పుడే మూడేళ్ళొచ్చాయి"

"అయితే ఏం సేయమంటావే. ఆడేం బడిసె నేర్తగలడా? రంపంనాగగలడా? బరమా తిప్పగలడా? అయిదేళ్ళన్నా రానియ్—నాతో పనిలోకి తీసికెళ్తాను"

"ఏంటీ! నీ కడుపులోని ఏదవ ఆలోసెన యిదా? ఏమయ్యోయ్. నా ఎంకుబాబును నేను బతికుండగా బాడిసె పట్టనియ్యను. రంపం నాగనియ్యను. బరమా తిప్పనియ్యను. ఆడూ దురగమ్మ కొడుకయ్యా. ఆడు

క్రాపింగ్ దువ్వుకొని బూట్లేసుకొని డెరసులొడుక్కుని, యీపున సంచీ తగిలించుకొని, రిచ్చా ఎక్కి యిస్కూలుకు...కాదుకాదు...అదేంటీ.... కానువెంటుకు ఎల్లాల. ఇంగిలీసు మాట్లాడాల. కలెకటేరవ్వాల. అంతే...''

''అదంతా డబ్బుతో యవ్వారమే. మనకాడ అంత డబ్బేడ్డి?''

''నీ పిసినారి బుద్ది పోనిచ్చుకొన్నావు కాదు. డబ్బు నేకపోతేవోపూట అన్నం మానెయ్యరాదూ? రెండు కిటికీలు ఎక్కువ సేసి సంపాదించరాదా?''

దుర్గమ్మ పోరుపడలేక చలమయ్య కొడుకును కాన్వెంటులో చేర్పించాడు. డ్రస్సులు కొన్నాడు. బూట్సు, సాక్సు, సంచీలు, టిఫిన్ డబ్బాలు, వాటర్ బాటిల్...వొక టేంటి...అన్నీ కొన్నాడు.

మూడేళ్ళ వెధవ చదువు కోసం కష్టపడి కూడబెట్టిన వేల రూపాయలు హారతి కర్పూరంలా క్షణాల్లో కరిగిపోతుంటే అతని ప్రాణం గిలగిల లాడిపోయింది. కానీ ఆ డ్రస్ వేసుకుని కొడుకు కాన్వెంట్‌కు పోతుంటే చూచి అతడు కలెక్టర్ అయినట్లే మురిసిపోయింది దుర్గమ్మ.

నర్సరీ, యల్‌కెజీ, యూకేజీలు, మూడేళ్ళు చదివించేసరికి చలమయ్య నిజంగానే వొక పూట తిండి మానెయ్యాల్సిన స్థితి వచ్చింది.

కాన్వెంటులో మూడేళ్ళ చదువువల్ల 'మమ్మీ, డాడీ, టీచర్' అన్న మూడు పదాలు, 'ట్వింకిల్ ట్వింకిల్...' లాంటి రైమ్స్ తప్పుల్తో సగం సగం నేర్చుకొన్నాడు వెంకుబాబు. ఆటలాడటం...నిద్రపోవటం....అతనికి బాగా అలవాటయ్యాయి.

ఆ స్థితిలో దుర్గమ్మ మరో బిడ్డకు తల్లయింది. వెంకుబాబు మీద అనురాగం పాతబడింది.

కొత్తగా పుట్టిన పిల్ల మీద కోరికల్ని పెంచుకోసాగింది.

అది కనిపెట్టి చలమయ్య దుర్గమ్మను వొప్పించి వెంకన్నను మునిసిపల్ వీధి బడిలో చేర్చాడు.

ఆ బడిలో పిల్లలు కూర్చోటానికే స్థలం లేదు. ఇక పడుకోటం, నిద్రపోవటం ఎలా? ఆడుకోటం ఎలా?

పైగా ఆ ముసలి మాస్టరెవరో అక్షరాలు దిద్దమని వొకటే పోరేవాడు. దిద్దకపోతే రూళ్ళ కర్రతో వేళ్ళ మీద కొట్టేవాడు.

అక్షరాలు పాముల్లా, మాస్టరు పులిలా కన్పించసాగేరు -వెంకన్నబాబుకు

''మమ్మీ—నాకా బడి బాగాలేదు. కాన్వెంట్‌కే వెళ్తాను'' తల్లి దగ్గర గారాలు పోయాడు.

''అట్టాగే. ముందుగాల మీ అయ్యను బాగా డబ్బు సంపాదించనియ్యి. యిపుడు యీ బుజ్జిముండ—నీ సెల్లాయి పుట్టుకొచ్చింది కదా? దీనికి డెరుసులు కొనాలా? చెవికి లోలకులూ, చేతికి మురుగులు, మెడలోకి సైనూ అన్నీ సేయించాలా? పెద్దయి పెళ్ళి సేయాలా? ఇంత డబ్బు మీ అయ్య దగ్గరనేదంట—పాపం. అంసేత యిప్పటికి మునిసిపాలిటీ ఇస్కూల్లోనే సదువు. ఆడ సదివినోళ్లు కూడా కలెకటేర్లయ్యారంట—మీ అయ్య సెప్పేడు—''

రెండో క్లాసు అయి మూడో క్లాసులోకి వచ్చినా ఎంకుబాబు చదువు 'అమ్మ, ఆవు, కుక్క, కోతి, పిల్లి' బొమ్మల్ని చూచి ఆ మాటల్ని చెప్పటం దాటిపోలేదు.

క్లాసుల్తోపాటు అతనికి చదువంటే అసహ్యం పెరిగిపోయింది.

''అయ్యా. నాకీ సదువొద్దే...'' వొకసారి తండ్రితో అన్నాడు.

''అదేంట్రా! ఇన్నేళ్ళు సదివి, యింత డబ్బు కరుసు సేయించి యిపుడీ సదువు వద్దంటావేంటి?

సదువుకోకపోతే ఉజ్జోగం ఎట్టాగొస్తుంది? ఉజ్జోగం నేకపోతే ఎట్టా బతుకుతావ్? కలకటేరే కానక్కర్లేదులే. ఆఫీసుల్లో గుమాస్తాలు కూడా కలెకటేర్లకన్నా ఎక్కువ సంపాదిస్తారంట గదా? సదివి గుమాస్తా కా. సాలు''

స్కూలుకు వెళ్ళక తప్పలేదు. కానీ వెళ్ళినట్లే వెళ్ళి మధ్యలో జారుకోటం నేర్చుకొన్నాడు.

తనలాంటి పిల్లల్ని పోగేసేవాడు. వాళ్ళతో కల్సి బీడీలు, ఆ తర్వాత సిగరెట్లు తాగటం, సినిమాలు చూడటం...చాలా గొప్ప నిషాగా వుండేది.

అయినా బ్రహ్మానందరెడ్డిగారి పుణ్యమా అని ఆరు క్లాసులు గట్టెక్కి ఏడో క్లాసులోకి వచ్చి పడ్డాడు.

ఏడో క్లాసులో కామన్ టెస్ట్ వుంది. అయినా వెంకుబాబుకు అదృష్టం కల్సివచ్చింది.

అంతక్రితం రెండేళ్ళుగా ఏడో క్లాస్ పబ్లిక్ పరీక్షల్లో ఆ స్కూల్లో ఎవ్వరూ పాస్ కాలేదు. అంచేత పై ఆఫీసర్లు మాస్టర్లని తిట్టి, యీ సంవత్సరం అలా జరిగితే మాస్టర్లను పనిష్ చేస్తామని హెచ్చరించారు.

అంచేత మాస్టర్లంతా కల్సి వొక నిర్ణయానికొచ్చారు. పరీక్షల్లో ఆన్సర్లు తామే చెప్పి దగ్గరుండి రాయించారు. వెంకుబాబు మాస్టరయితే ఆన్సర్లు బోర్డు మీదే రాసేడు.

అయినా వెంకుబాబు బొటాబొటీ మార్కుల్తో పాసయ్యాడు.

''వెధవా. బోర్డు మీద రాసింది చూచి రాయటం కూడా రాకపోతే టెన్త్ ఎలా పాసవుతావురా? రః మూడేళ్ళల్లో చదువెలాగూ రాదు నీకు—కాపీ కొట్టటమన్నా నేర్చుకో'' మాస్టరు విరాకుపడి సలహా యిచ్చాడు.


వెంకుబాబుకు మాస్టరు సలహా నచ్చింది. ఎయిత్, నైన్త్‌లలో కష్టపడి ఆ విద్యను ప్రాక్టీస్ చేసేడు. టెన్త్‌ను కూడా మూడంచెలలో ముక్కుతూ మూల్గుతూ గెంటేసేడు.

అప్పటికి దుర్గమ్మ నలుగురు బిడ్డల తల్లి అయింది. చలమయ్య రెక్కల్ని ఎంత ముక్కలు చేసుకొన్నా అందరికీ డొక్కలు నిండని పరిస్థితి వచ్చింది.

అయినా ఇంటర్‌లో చేర్తానన్నాడు వెంకుబాబు.

''ఒరేయ్. రః సదువు కూడు పెట్టదంటరా. ఎంత సదివినా ఉజ్జోగాలు రావటం లేదంటగా? వడ్రంగం, కమ్మరిపని, దర్జీ పని నేర్పే బళ్ళేవో వున్నాయంటగా! ఆట్లో సేర్రాదూ?'' చలమయ్య కొడుక్కి సలహా యిచ్చాడు.

కానీ పాలిటెక్నిక్ కోర్సుల్లో సీటు రావటమంటే మాటలా? ఎంట్రెన్స్ టెస్టులు వుంటాయి. లెక్కలు రావాలి. అందులో సీటు సంపాదిం



## గోపీచంద్ రచనల్లో సూక్తులు

* జీవితం ఎక్కాల పుస్తకం కాదు.

* విప్లవం పాత దారిని వదిలి కొత్త దారిని ఏర్పరచుకోమని చెప్పే ఆప్తుడు.

* అపవాదుకున్న ఆకర్షణ ప్రపంచంలో ఆడదానికి లేదు.

* జీవితం ఒక యాక్సిడెంట్. మంచికీ చెడుకీ కూడా యాక్సిడెంటే ఆధారం.

* చావు బ్రతుకులు రెండూ సమాన దృష్టితో చూడగలిగినవాడే ఏ పని అయినా చెయ్యగలుగుతాడు.

* సంఘంలో ధనికులూ, బీదవాళ్ళు ఏర్పడ్డ తర్వాత, పనిచెయ్యడం బీదవాళ్ళ వంతు, సిద్ధాంతం చెప్పడం ధనికుల వంతూ అయింది. దీని వల్ల పనిచేసే వాళ్ళు సిద్ధాంతం సృష్టించుకోలేక, సిద్ధాంత సృష్టి ఆచరణ వల్ల జరక్క, సంఘం కుళ్ళిపోయింది.

* ఎంత తెలివిగలవాడైనా పరిస్థితులకు మించిన తెలివిని చూపించకూడదు. తన తెలివి తేటలను పరిస్థితులకు సమన్వయం చేయగలగడమే గొప్పవాని లక్షణం.

* ఈ లోకంలో కొందరు బంధాలతో బ్రతకటానికి పుడతారు. మరి కొందరు బంధాలను అధిగమించడానికి పుడతారు.

* జీవతానికి ఆలోచనా, పనీ రెండూ అవసరమే అనాలోచితమైన పనీ, ఆచరణకు రాని ఆలోచన- రెండూ ప్రమాదమే.

* ప్రభుత్వ యంత్రాంగం పరమపద సోపానపటం లాంటిది.

సేకరణ:
- భమిడిపాటి వెంకటేశ్వరరావు

చటం తనకు చాతకాని పని!

"ఇప్పుడు చెప్పేం లాభం? ఆ రోజు నేను చదవనంటే నా మాట విన్నావా? ఆ రోజే నా మాట వింటే యీనాడు హాయిగా వుండేది కదా?" ఎదురు ఎటేక్ చేసేడు తండ్రి.

"అయినా యింత సదువూ సదివి ఆడేడో సేరి వడ్రంగం పని నేర్చుకోటం ఏందంట! కమ్మరిపని,

కుమ్మరిపని సేయటానికానా కొడుకును యింత సదువూ సదివించింది? కలకటేరు..."

"ఛ! ఊరుకో. నువ్వే వాడి బతుకును నాశనం చేసేవు" చలమయ్య విరాకొచ్చి భార్య మీదికి లేచాడు.

ఇంటర్ పరీక్షలో కాపీ టెక్నిక్ పనిచేయలేదు. ఫస్టియర్‌లో అన్ని సబ్జెక్టుల్లో సున్నాలొచ్చాయి.

"ఒరేయ్. ఆనాడు నీ మాట యినకపోటం నా తప్పే. కానీ యీయాల సెప్తున్నా. ఆ సదువేదో ఏడుస్తూనే నాతో పనిలోకి రా. వడ్రంగం పని నేర్చుకో. బాడిసె పట్టుకొని బజార్లోకెళ్తే పిల్సి పనిసెప్తారు. డబ్బులిస్తారు"

"ఇప్పుడు నాకాపని రాదయ్యా. బాడిసె పట్టుకొంటే తోటి వాళ్ళు నలుగురూ నవ్వుతారు— నీకెందుకు నేను బియ్యే పాసవుతానుగా? అదృష్టం కల్సి వస్తే కలెక్టర్ పరీక్షకూడా పాసవుతాను"

రెండో సంవత్సరం కాపీ కొడ్తూ పట్టుబడి డిబార్ అయ్యాడు వెంకుబాబు.

"కలకటేరవుతావని సదువులోకి సేరిపిత్తే నలుగురిలో తలెత్తుకోకుండా సేసేవుకదా పాపిట్టి ఎదవా" దుర్గమ్మ కొడుకుపై విరుచుకు పడింది.

ఆ తర్వాత అతను తలితండ్రులకు బరువయ్యాడు.

అతనికి జీవితమే బరువయినట్లనిపించింది.

ఆ బరువు తగ్గాలంటే డబ్బు కావాలి. అందరిలా మజాలు చేసుకోవాలి. సుఖాలు అనుభవించాలి.

ఏం? అందరిలాగా సుఖించే హక్కు తనకు మాత్రం ఎందుకు లేదు?

డబ్బు—ఏ పనీ చేయకుండా—డబ్బును ఎలా సంపాదించటమా అని ఆలోచిస్తుండగా—అదృష్టం మరోసారి అతడిని అమాంతం కౌగలించుకొంది.

* * *

జైల్లో కొచ్చినప్పుడల్లా వెంకన్నకు రకరకాల ఆశలు కల్పించి ఊరిస్తూనే వున్నాడు భీమారావు.

"ఒరేయ్ అబ్బిగా వాడు మాటల మరాఠీ. అలాంటి వెధవలు యముడికి చుట్టాలు. ఎప్పుడో అమాంతం మెడకు పాశం బిగించేస్తాడు. రోజూ చస్తూ బతికే ఆ రౌడీ జీవితం కన్నా చచ్చిపోయాక కూడా పది మంది మనసుల్లో బతికుండే మార్గం తెల్సుకో."

అటు ఆకర్షణ - ఇటు ఆదర్శం!

ఎటు పోవాలి? ఏది తన మార్గం?

"జీవితాన్ని నువ్వు ప్రేమించి గౌరవిస్తే, జీవితం నిన్ను ప్రేమించి సుఖపెడ్తుంది. అలాగే జైలును నువ్వు ప్రేమిస్తే జైలు నిన్ను ప్రేమించి మంచి మార్గం చూపుతుంది. విస్తారంగా ప్రేమించడంలో గల తియ్యదనం ద్వేషించటంలో లేదురా అబ్బిగా. జైల్లో వున్నవారంతా రాక్షసులు కారు. చాలామంది మనుష్యులున్నారు. నాలాంటి రాక్షసుల్ని మనుష్యులుగా మార్చే శక్తి జైలుకుంది. కళ్ళ విప్పార్చి చూడరా అబ్బిగా—"

చూచాడు. చూచేకొద్దీ.. ఎన్నెన్నో సత్యాలు... వెలుగులు...

* * *

అత్తమామలు ఆడబిడ్డ మరిదితో సహా హఠాత్తుగా ఊడిపడేసరికి నిర్మల ఉక్కిరిబిక్కిరి అయింది.

నిర్మలకు కొత్తగా పెళ్ళయింది. ఆ ఊళ్లో కాపురం పెట్టి ఇంకా మూడు నెలలు నిండలేదు. భర్తకు నెలలో ఇరవై రోజులు కేంప్‌లు తిరిగే ఉద్యోగం. ప్రస్తుతం కేంప్‌కి వెళ్ళేడు. రేపో ఎల్లుండో రావాలి.

వచ్చిన దగ్గరి నుంచి ఆ నలుగురూ ఒకచోట చేరి రహస్యంగా ఏమో మాట్లాడుకుంటున్నారు. మాటి మాటికీ నిర్మలను గుచ్చి గుచ్చి చూస్తున్నారు. నిర్మల ఎన్ని ప్రశ్నలడిగినా ముక్తసరిగా జవాబులిస్తున్నారు.

"అబ్బాయి రేపు తప్పక వస్తాడు కదా?" మాటిమాటికి ఎవరో ఒకరు ఆ ప్రశ్నను తరచి తరచి అడగటంతో ఆమెను అనుమానాలు చుట్టు ముట్టేయి.

"వాడితో ఒక విషయం అర్జంటుగా మాట్లాడాలి. సమస్యను తేల్చిపారేయాలి."

ఆ విషయమేమిటో, సమస్య ఏమిటో మాత్రం చెప్పరు. అడిగే ధైర్యం నిర్మలకు లేదు.

క్రమంగా నిర్మలకు గుండెల్లో దడ ఆరంభమయింది. అది త్వరలోనే భయంగా మారింది.

కాలేజీలో చదువుతుండగా నిర్మలకు 'బ్యూటీక్వీన్'గా పేరుండేది. చాలామంది యువకులు ఉత్తరాలు - ప్రేమలేఖలు - రాసేవారు. కానీ నిర్మల వాటిని తెరవనన్నా తెరవకుండా అగ్గిపుల్ల ముట్టించేది. చిన్నప్పటి నుంచి ఆమె భయస్తురాలు.

"ప్రేమలేఖలు అందుకోవటంలో, రాయటంలో 'థ్రిల్' నీకు తెలీదే నిమ్మూ. పేరుకు బ్యూటీక్వీన్‌వే కాని నువ్వు నిజంగా పట్టి

అమ్మమ్మవు. సుద్దముద్దవు. పప్పు ముద్దవు."

అలా ఉడికించగా ఉడికించగా నిర్మల ప్రేమ లేఖల్ని చదవసాగింది.

చదవగా చదవగా ఒక బలహీన క్షణంలో రిప్లయి ఇవ్వాలన్న కోరిక కలిగింది.

జీవితంలో ఒకే వ్యక్తికి - ముక్కూ మొహం తెలీని వ్యక్తికి - జవాబు రాసింది.

ఇంతలో ఆమె చదువయిపోయింది. పెళ్ళి జరిగింది. భర్తతో కాపురానికి వచ్చేసింది.

**పదిహేను రోజుల క్రితం ఆమె పేరిట ఒక ఉత్తరం వచ్చింది.**

**"డియర్ బ్యూటీక్వీన్!**

**నాకు ప్రేమలేఖ రాసి ముక్కూ మొహం తెలీనివాడిచేత తాళికట్టించుకోటం నీకు న్యాయమా? ఇది నాకు గ్రేటెస్ట్ ఇన్‌సల్ట్. నేను నీ నుంచి పరిహారం కోరటానికి త్వరలో మంచి సమయం చూసుకొని స్వయంగా వస్తాను. అప్పుడు నాకేమివ్వాలో, ఏమిచ్చి నన్ను శాంతింప చేయాలో ఇప్పటి నుంచి ఆలోచించుకొని రెడీగా వుండు."**

**కొంపతీసి వాడెవడో అత్తమామలకి కూడా ఉత్తరం రాయలేదు కదా?**

ఎండాకాలం కావటం వల్ల, కరెంట్ కోత వల్ల, సాయంకాలం దొడ్లో మంచాలు వేసుకొని పడుకొని నలుగురూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

భయం వల్లనేమో ఆ పూట నిర్మలకు లఘుశంక అవసరం ఎక్కువయింది.

దొడ్లో వాళ్ళంతా పడుకొని వున్నచోట బాత్‌రూమ్‌లు వున్నాయి. మాటిమాటికి అక్కడికి వెళ్లటానికి ఆమెకు సిగ్గేసింది. ఇంటి ముందు భాగంలో పూలమొక్కలతో చిన్న గార్డెన్ వుంది. ఆ గార్డెన్‌లో గుబురుగా పెరిగిన మందార మొక్క వుంది.

ఆ గుబురు మరుగున ఆమె లఘుశంక తీర్చుకుంటుండగా—

హఠాత్తుగా లైట్లు వెలిగాయి.

నివ్వెరపోయి సర్దుకొని లేస్తుండగా—

అటు వెళ్తున్న వెంకుబాబు కంట్లో ఆ దృశ్యం పడింది. కళ్ళు చెదిరేయి. కోరిక ఒక్కసారిగా గుండెల్లో నుంచి తన్నుకొని వచ్చింది. ముందు వెనుకలాలోచించకుండా గోడ దూకేడు.

గోడ దూకుతున్న అతడిని చూసి ఆమె మరింత గాభరా పడింది. ఇంతలో మళ్లీ లైట్లు ఆరిపోయాయి.

అతనమాంతం ఆమెను పట్టుకొన్నాడు.

"ప్లీజ్! నన్ను వదలండి. నాకు పెళ్ళయింది."

"ఇదో అబద్ధమా? పెళ్ళయితే మెళ్లో మంగళసూత్రం తాడు ఏది?"

తాడు ఫేషన్ కాదని పెళ్లయ్యాక కొద్ది రోజుల్లోనే భర్త కోరిక మీద బంగారు గొలుసులోకి బదిలీ చేసింది. ఎంత పొరపాటయింది?

"ఇదిగో మంగళసూత్రం. నేను నీకు అన్యాయం చేసిన మాట నిజమే. అందుకు నష్టపరిహారం అడిగేవు కదా? ఇదిగో ఈ బంగారు నెక్లెస్ తీసుకో. అంతకన్నా నన్నేం అడక్కు. ప్లీజ్. నన్ను బ్లాక్‌మెయిల్ చేయకు. నేను రాసిన ఉత్తరాన్ని నాకు పంపించు. ప్లీజ్."

ఆమె నెక్లెస్‌ను అతని చేతిలో వుంచి హడావుడిగా లోపలికెళ్లిపోయింది.

వెంకుబాబుకు మతిపోయినట్లయింది. ఆ ఆశ్చర్యాన్నుంచి తేరుకోటానికి కొంత టైమ్ పట్టింది. ఆ తర్వాత బంగారు గుడ్లను పెట్టే బాతును చూసినంత ఆనందంతో మనసు చిందు లేసింది. ఆ ఆనందంలో ఆమె మాటలకి అర్థాలను వెతకలేదతను.

తెల్లారేక నలుగురు మిత్రులతో కలిసి మార్వాడీ దగ్గరకెళ్ళాడు. పది వేలకు పైగా విలువ చేసే నెక్లెస్‌ను కుదవపెట్టుకొని రెండు వేలిచ్చాడు మార్వాడీ. ఇనప్పెట్టె తెరిచినపుడు అందులో వున్న రూపాయి నోట్లు వెంకుబాబు కళ్లల్లో పడ్డాయి.

మిత్రబృందంతో కలిసి రెండు వేలు అయిపోయిందాకా 'ప్రిన్స్'లాగా హాయిగా బతికేడు. పలావ్ చికెన్‌లు తిన్నారు. ఐస్‌క్రీమ్‌లు ఆరగించారు. ఖరీదైన సిగరెట్లు కాల్చారు. వరుసగా రోజూ నాలుగాటలూ బ్లేక్‌లో టికెట్ కొని చూశారు.

"నువ్వెలాగైనా జీనియస్‌విరా వెంకూ. పైగా అదృష్టవంతుడివి. నీలాంటి నాయకుడు దొరకటం మా అదృష్టం" మిత్రులు ఆ మజాలో అతడిని ఉబ్బగొట్టేరు.

రెండు వేలు అయిపోయాక మళ్ళీ కథ మొదటికొచ్చింది.

"ఆ నెక్లెస్ పది వేలకు పైగా చేస్తుంది. మనకి మార్వాడీగాడిచ్చింది రెండు వేలే కదా? ఇంకో రెండు వేలివ్వమని అడిగితే?"

వెంకు ఐడియాని అంతా సపోర్ట్ చేశారు.

"కుదవబెట్టిన సొమ్ము పైన ఒక్కసారే అప్పు ఇస్తాం. రెండు వేలు చెల్లించి నగ తీసుకుపోండి" మార్వాడి అన్నాడు.

"పోనీ ఆ నగ విలువ ఎంతవుతుందో లెక్కకట్టి కొనుక్కోండి. డబ్బు ఇవ్వండి."

"మాది తనఖా వ్యాపారం. నగలు కొనే వ్యాపారం కాదు. అమ్మదల్చుకుంటే ముందరే అమ్ముకోవాల్సింది. నా దగ్గర ఎందుకు కుదవ బెట్టేరు. రెండు వేలిచ్చి నగ పట్టుకుపోండి."

వెంకుబాబుకు మార్వాడీ మాటల్లో లాజిక్ అర్థమయింది. లాజిక్ సబబైనదే.

కానీ అసలా లాజిక్ వెనుక వున్న వ్యాపారంలోనే దుర్మార్గం వుంది. అన్యాయం వుంది. మోసం చేసి దోచుకోవాలన్న దుర్బుద్ధి వుంది.

"సరే. మీరింతగా అడుగుతున్నారు కనుక మరో వెయ్యి రూపాయలు ఇస్తాను. దానితో మీకూ మాకూ రామ్ రామ్. నగను మీరడగ కూడదు. మేం మూడు వేలు అడగం".

బయటికెళ్లి మిత్రులతో ఆలోచించి వచ్చి సరేనన్నాడు.

మార్వాడీ ఇనప్పెట్టె తెరిచాడు. ఒక్కసారిగా ఆ అయిదుగురు అతని మీదికి లంఘించారు. ఒకడు నోరు మూసేడు. మరొకడు చేతులు

## ట్రాంబండిలో 'ఎంకిపాట'

*1971లో నండూరి సుబ్బారావుగారు మద్రాసులో 'లా' చదువుకునేవారు. ఒకనాడు ఆయన ట్రాంబండిలో ప్రయాణం చేస్తూ, గుంటల్లో గతుకుల్లో పడినప్పుడల్లా కుదుపులు తింటూ అప్రయత్నంగా కూనిరాగం తీసారు. అదేమిటోకాదు 'గుండె గొంతుకలోన కొట్లాడుతాది కూచుండనీదురా కూసింతసేపు' అనే పాట. అదే ఎంకి పాటలకి నాంది. 1920లో ఈ ఎంకిపాటలు తెలుగు కవిత్వంలో దుమారం రేకెత్తించాయి. 'ఎంకిపాటైతే వన్స్‌మోర్' అని అరిచేవారు శ్రీశ్రీ అంతటి మహాకవి కూడా. బండి కుదుపులకి ఆంధ్రదేశాన్నే ఊపుఊపిన ఎంకిపాటలు నండూరివారి మనసులోంచి వెలువడటం వింతగా లేదూ.*

వెవక్కి విరిచి పట్టుకున్నాడు. మూడోవాడు కాళ్లు పట్టుకున్నాడు. నాలుగోవాడు వాకిలి దగ్గర కాపలా వున్నాడు.

వెంకుబాబు ఇనప్పెట్టెలో నుంచి పది వేల రూపాయల్ని లెక్కపెట్టి తీసుకున్నాడు.

"సేఠూ, అనుభవంలేని పిల్లల మని మమ్మల్ని మోసం చేద్దామను కున్నావు. నేనిప్పుడు తల్చుకుంటే నీ ఇనపెట్టెలో డబ్బంతా కొల్లగొట్టేయగలను. కానీ నీ పాపిష్ఠి డబ్బు నా కొద్దు. నా నగ విలువ పన్నెండు వేలుగా మేము నిర్ణయించాము. మొత్తం పన్నెండు వేలు తీసుకొంటున్నాము. మేం అటు వెళ్లగానే అరిచినా, పోలీసులని పిలిచి అల్లరి చేసినా మళ్ళీ వచ్చి దోచుకుని పోతాం. జాగ్రత్త!"

వెంకుబాబు డబ్బును మిత్రులకిచ్చి వెళ్లిపొమ్మన్నాడు. తను మార్వాడీ దగ్గర కాపలా వున్నాడు. వాళ్లు వెళ్ళిపోయాక అతను బయలుదేరాడు.

అప్పుడు మార్వాడీ పెద్దగా అరిచేడు. వెంకుబాబును పట్టుకోబోయాడు.

కోపంతో వెంకుబాబు మార్వాడీని ఒక్క తోపు తోసేడు.

కానీ పరుగెత్తి పారిపోబోతూ పట్టుబడ్డాడు.

కోర్టులో హత్యా నేరం మోపినప్పుడు కానీ తను తోసిన తోపుకు మార్వాడి దేని మీదో పడి మరణించాడని అతనికి తెలియదు!

* * *

జైల్లో పెద్ద పెద్ద వ్యక్తులు - సమాజంలో ప్రఖ్యాతిచెందిన ప్రముఖ వ్యక్తులు - ఖైదీల వేషాల్లో వున్నారు. అయినా ఎవరికి చేతనయిన పని వారు నిర్ణీత సమయంలో చేయవలసిందే. ఏ పనీ రాని వారికి కోరిన పని నేర్పే ఏర్పాటు వుంది.

తీరిక సమయాల్లో ఆడుకోటానికి ప్లేగ్రౌండ్, చదువుకోటానికి లైబ్రరీ వున్నాయి.

దినపత్రికలు, వార పత్రికలు సెల్స్‌కే వస్తాయి.

పరీక్షలు పాసై డిగ్రీలు సంపాదించదల్చుకున్నవారికి ఓపెన్ యూనివర్సిటీ క్లాసులు, కరస్పాండెన్స్ కోర్సు క్లాసులు జరుగుతాయి. యోగా

"ఏమిటోయ్! రామనాథం, ఇంకా పెళ్ళి చేసుకోలేదు! మంచి సంబంధం దొరకలేదా
"దొరికింది"
"శుభం- ఎవరుటా?"
"అదే- మన పావకాలరావుగారి సుబ్బులు"
"బాగుంది- మరేటిమి ఆలస్యం?"
"వాళ్ళు కూడా మంచి సంబంధం కోసం చూస్తున్నారుట" — ఎం.ఆర్.కె.శర్మ

భ్యాసం, గీతా పఠనం...

అదో ప్రపంచం. స్త్రీ పురుష లైంగిక సంబంధం తప్ప బయటి ప్రపంచానికి ఏ మాత్రం తీసిపోని అవకాశాలున్న ప్రపంచం.

వెంకన్నకు ఆ ప్రపంచం ఎన్నో విషయాలను నేర్పింది. అతని ఆలోచనాధోరణి మారింది.

ఇంతవరకు తన జీవితం తన ప్రమేయం లేకుండా గడిచిపోయింది.

కాన్వెంట్‌లో చేరినా, చదువుపై తనకు అభిరుచి కలగకపోయినా, ఏడో క్లాసు పాసైనా, కాపీలు కొట్టే కళను నేర్చుకున్నా, డిగ్రీలో డిబార్ అయినా, ముక్కూ మొహం తెలీని మనిషి నుంచి నెక్లెస్ పొందినా, చివరికి మార్వాడి చనిపోయినా ... వీటికి తను కర్త కాదు. కానీ నష్టపోయింది మాత్రం తనే.

ఇలా ఎందుకు జరిగింది? వ్యక్తుల లోపం వల్లనా? వ్యవస్థ లోపం వల్లనా?

భీమారావు - రంగయ్య తాత—

తన భవిష్యత్తుకు ఎవరు ఆదర్శం కావాలి?

భీమారావు ఇవాళో రేపో జైలుకొస్తాడు.

"ఏరా శిష్యా 'షార్ట్ హాపీ మూవ్'కు వచ్చాను. త్వరగా వెళ్ళిపోతానీసారి. కానీ ఒరేయ్. ఈసారి వచ్చినప్పుడు నా గురుత్వాన్ని అంగీకరిస్తావో లేదో తేల్చి చెప్పేయాలి. ఈ నాన్చుడు వ్యవహారాలు నాకు పనికిరావు. పైగా ఇకపైన నేను జైలుకు రాను. ఎందుకంటే నేను రూటు మారుస్తున్నాను. రాజకీయాలలోకి ప్రమోషన్ వస్తోంది. బాగా ఆలోచించుకొని తేల్చి చెప్పాలి" గతంలో వచ్చినప్పుడే వార్నింగ్ ఇచ్చాడు.

భీమారావు శిష్యుడయితే తన గతం తనతోనే వుంటుంది.

రంగయ్య తాత మార్గం ఎన్నుకుంటే గతాన్ని గుంట తవ్వి పూడ్చేయవచ్చు.

వడ్రంగం వృత్తిగా గల కుటుంబంలో పుట్టి కూడా తానింతవరకు బాడిసె పట్టుకోలేదు. ఇప్పుడు ఆ వృత్తిని జైల్లో నేర్చుకొంటేనేం?

"ఒరేయ్ అబ్బిగా, ఏ వృత్తిలో రాణించాలన్నా, మనిషిగా రాణించాలన్నా సంస్కారం అవసరం... లోకజ్ఞానం అవసరం. అలాంటి వ్యక్తి సంస్కారాన్ని, లోకజ్ఞానాన్ని మనిషికి ఇవ్వటమే విద్య పరమార్థమని మన పెద్దలు చెప్పారు" రంగయ్య తాత చెప్పింది గుర్తుకొచ్చింది.

ఓపెన్ యూనివర్సిటీలోనో, కరస్పాండెన్స్ కోర్సులోనో చేరి తను కూడా చదివితేనేం?

ఇంతవరకు నడిచిన తన జీవితానికి తాను కర్త కాదు.

కానీ ఇకముందు జీవితానికి తానే కర్తా, కర్మా, క్రియా కూడా కావాలి.

అతని ఆలోచన దృఢత్వం సంతరించుకుంటోంది.

"ఒరేయ్ అబ్బిగా. ఈ వార్త విన్నావా? భీమారావును హత్య చేసేరుట!"

"హత్యా!"

"అవున్రా పాపం! ఏ వృత్తిలోనైనా-ఆఖరికి రౌడీ వృత్తయినా సరే - నిజాయితీ కొంతైనా వుండాలిరా. భీమారావుకు ఆ నిజాయితీ బొత్తిగా లేదు. కాస్సేపు వాడి వైపు - కాస్సేపు వీడి వైపు — అందరికీ న్యూసెన్స్‌గా మారేడు. పైగా రాజకీయాల్లోకి దూకుదామన్న ఆరాటం ఒకటి. చివరికి యమధర్మరాజు పాశం అతడి మెడకు బిగుసుకొంది. ఎంత నేరస్థుడైనా - పాపం వాడూ మనిషేగా? వాడి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిద్దాం!"

వెంకన్న కంటి నుంచి కన్నీటి బొట్టు అనుకోకుండానే రాలింది.

'భగవంతుడా. ఈ లోకంలో అడుగడుగునా యమపాశాలే. రకరకాల యమపాశాలు. ఈ యమపాశాల నుంచి మానవత్వాన్ని రక్షించు దేముడా!'

వేదన నిండిన గొంతుతో అతను దీనంగా ప్రార్థించాడు.

"రంగయ్య తాతా! ఇక నువ్వు నాకు గురువువి, మార్గదర్శివి.'

జైలుకొచ్చిన తర్వాత మొదటిసారిగా ఆ రాత్రి హాయిగా నిద్రపోయాడు వెంకన్న!